నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శనివారం 7 జనవరి 2023



జోగులాంబ జోన్7కు డీఐజీగా ఎల్ఎస్ చౌహాన్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా జోగులంబ జోన్ 7కు డిఐజిగా ఎల్ ఎస్ చౌహాన్ ఐపీఎస్ శుక్రవారం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్ చార్జ్ తీసుకున్నారు. కొత్తగా ఏర్పాటైన ఈ జోనుకుబాధ్యతలు తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి మహబూబ్ నగర్ ప్రజలు చాలా కష్టజీవులు, శాంతిమంతులు, ఇక్కడి ప్రజలనుండి ఏలాంటి సమస్యలున్నా పరిష్కరిస్తామన్నారు.కార్యక్రమంనందు గౌరవ మహబూబ్‌నగర్ ఎస్పీ. శ్రీ ఆర్.వెంకటేశ్వర్లు , నాగర్‌కర్నూల్ ఎస్. పి మనోహర్ , నారాయణపేట ఎస్‌పి.ఎన్. వెంకటేశ్వలు , గద్వాల ఎస్. పి శ్రీ రంజాన్ రతన్ కుమార్, వివిధ జిల్లాల అదనపు ఎస్పీలు, డీస్పీలు, కార్యాలయ సిబ్బంది అధికారికి స్వాగతం పలికారు

మైనార్టీ యువత నుంచి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలోని మైనారిటీ యువతీ యువకులకు స్వయం ఉపాధిలో రుణాల కోసం ఆన్‌లైన్‌ల్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి కె టైటాస్ పాలు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మైనార్టీలు చదువుకున్న నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పొందేందుకు ప్రభుత్వం రుణ సౌకర్యంతో కూడిన రుణాలు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు .జిల్లాలోని మైనార్టీ యువతీ యువకులు ఈనెల తొమ్మిదవ తేదీ లోపు ఆన్‌లైన్‌ల్లో దరఖాస్తులు చేసుకోగలరని వారు పెర్కొన్నారు.

కష్టాల్లో రైతులు

- లక్ష రూపాయల రుణమాఫీ రూ.25 వెలకే పరిమితం ?
- మిత్తికి చాలని పరిస్థితి
- మాఫీ కోసం ఎదురు రైతన్నలు

గిట్టుబాటు గాని, సాగుతో అప్పుల్లో కూరుకుపోయిన రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించింది. ప్రైవేటు అప్పుల నుంచి ఉపశమనం లభిస్తుందని రైతులు ఆశపడ్డారు. 2014లో జరిగిన ఎన్నికల్లో రుణమాఫీ ప్రకటించి నాలుగేండ్ల గడుస్తున్న ఇప్పటికి ఇవ్వలేదని రైతులు తెలిపారు. లక్ష రూపాయల రుణానికి మాఫీ వస్తుందని ఆశపడిన రైతులు బ్యాంకులకు కిస్తులు చెల్లించడం మానేశామన్నారు. 2018లో మరోసారి మాఫీ ప్రకటించారు.నాలుగేళ్లు పూర్తైనా రుణమాఫీ కేవలం రూ.25 వేల వరకు పరిమితమైందని రైతులు ఆందోళన చేస్తున్నారు.



నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి ఎన్నికల్లో గెలవగానే హామీలను గాలికి వదిలేయడం పాలకులకు పరిపాటిగా మారింది.ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం



ఏర్పడిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికల్లో లక్ష వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. ఒకే దఫా కాకుండా దశలవారీగా రుణమాఫీ చేయడంతో లక్ష రూపాయల అసలుకు నాలుగేండ్లలో మరో లక్ష మిత్తి అయిందని రైతులు తెలిపారు. ఇక బ్యాంకుల విషయానికోస్తే రైతులు డిఫాల్టగ మారారు. దీంతో రైతులపై నమ్మకం కోల్పోయి రుణాలు సక్రమంగా ఇవ్వడం మానేశారు. 2018 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి రుణమాఫీని ప్రకటించింది. లక్ష వరకు రైతు రుణాలను మాఫీ చేస్తామని దశలవారీగా అమలు చేస్తామని తెలిపింది.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 4 లక్షల మంది రైతులు రెండు కోట్ల వరకు అప్పులున్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించి దాదాపు నాలుగేండ్లు గడిచింది. అయినా పూర్తి స్థాయిలో రుణమాఫీ జరగలేదు.

ఆర్థిక సంక్షోభంలో ఉన్న తెలంగాణలో ఇప్పట్లో రుణమాఫీ నిధులు విడుదల చేయడం కష్టంగా మారింది. కేంద్రం సహకరించకపోతే రుణమాఫీకి మరికొంత సమయం పట్టే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి

2014లో చేసిన రుణమాఫీ దశలవారీగా చేయడం వలన అసలు కంటే మిత్తి ఎక్కువైంది. 2014లో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పారు. ఇప్పటివరకు 25 వేల లోపు రుణాలున్న వారికి మాత్రమే మాఫీ చేశారు. మిగతా వారికి రుణమాఫీ చేయలేదు. పంట రుణాలు ఇవ్వకపోవడం వల్ల రైతులు ప్రైవేటు అప్పులు చేస్తూ వ్యవసాయం సాగు చేసుకుంటున్నారు

బాల్‌రెడ్డి ,
రైతు సంఘం జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

' రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం '



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతున్నదని, వచ్చే ఎన్నికల్లో కేంద్ర రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. పట్టణంలోని32 వ వార్డ్ నుండి టౌన్ మైనారిటీ ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్ , ఆషు నాయకత్వం లో వివిధ పార్టీల నుండి 300 మంది జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి. మధుసూధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. ఈ రెండు పాటలు ప్రజల సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శించారు.జిల్లాలో పార్టీ బలోపేతం కోసం నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు చంద్రకుమార్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు అజ్మత్ అలీ, శ్రీనివాస్ గౌడ్, ఫయాజ్, రాములుయాదవ్, చంద్రశేఖర్, వెంకటలక్ష్మి, వెంకటయ్య, భీమ్ రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

'ఆస్పత్రి కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి '



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఏఐటియుసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పి సురేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో కార్మికులు ముక్కుమ్మడిగా ఉదయం 6 గంటల నుంచి విధులు బహిష్కరించి మెరుపు సమ్మెకు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభత్వాస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్వైజర్ కార్మికులకు ప్రభుత్వం టెండర్లో నిర్దేశించిన జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించకుండా ఏజెన్సీ కాంట్రాక్టర్ కార్మికుల వేతనాల్లో భారీ కోతలు విధిస్తున్నారని తెలిపారు.పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా చెల్లించడం లేదని ఆరోపించారు. టెండర్ నిబంధనల ప్రకారం ఆస్పత్రిలో 204 మంది కార్మికులు ఉండాల్సి ఉన్న ఏజెన్సీ వారు కేవలం 150 నుండి 160 మంది మాత్రమే ప్రస్తుతం పనిచేస్తున్నారని గుర్తుచేశారు. దీనితో కార్మికులపై అదనపు పని భారం పడుతుందన్నారు. పెరుగుతున్న ధరలు, పిల్లల ఫీజులు, ఇంటి అద్దెలు మహిళా సంఘాల పొదుపు రుణాల చెల్లింపు లాంటి అత్యవసరాలకు డబ్బులు దొరకక తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారన్నారు. ఏజెన్సీ ఆగడాలపై వైద్యశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులకు చర్యలు తీసుకోవాలని ఎన్ని పర్యాయాలు ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుందని మండిపడ్డారు. ఇంకో వారంలో అతిపెద్ద సంక్రాంత్రి పండుగ ఉన్న నేపథ్యంలో తక్షణమే కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మెను కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ రామకిషన్ కార్మికల సమ్మె దగ్గరకు చేరుకొని ఏజెన్సీ వారిని పిలిపించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రభుత్వ జనరల్ఆస్పత్రి బ్రాంచ్ నేతలు,కార్మికులు బి.చెన్నయ్య, జే.నరసింహ, రంగయ్య, దేవానంద్, బాలకోటి, వీరాంజనేయులు, అంజి,యాదయ్య కృష్ణ ,రామకృష్ణ ,నరేష్, రాఘవేందర్,యుగంధర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, భీమయ్య,మన్యం,అంజయ్య, వెంకటేష్, వసంత,పద్మ,రేణుక, నాగమ్మ,నాగలక్ష్మి,అలివేళ, కవిత, వరలక్ష్మి, జ్యోతి,పద్మ చంద్రకళ, మల్లమ్మ, ఇందిరా బాలమణి,జమున,కవిత, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

8న తెలంగాణ అల్ పెన్సనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రథమ మహాసభలు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ మహబూబ్ నగర్ జిల్లా ప్రథమ మహాసభలు ఆదివారం జిల్లా కేంద్రంలో డైట్ కళాశాల,మెట్టుగడ్డ లో నిర్వహిస్తున్నట్టు జిల్లా కన్వీనర్ కె రామదాస్ కో కన్వీనర్ మృత్యుంజయ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహా సభలకు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాలకుర్తి కృష్ణమూర్తి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచ్చారంగయ్య ముఖ్యతిథులుగా హాజరౌతారని పెర్కొన్నారు. కావున అన్ని రంగాల పెన్షనర్లు అధిక సంఖ్యలో మహాసభకు హాజరై విజయవంతం చేయాలని ఒక ప్రకటనలో కోరారు.

బాలానగర్లో మహా పడిపూజ

నవ తెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల పరిధిలో పెద్దయిపల్లి శివారులో గల దుద్దిపివాగుపై అయ్యప్ప దేవాలయంలో శుక్రవారం అయ్యప్ప చివరి రోజు కావడంతో బాలానగర్ సర్పంచ్ విజయలక్ష్మి తిరుపతి ఆధ్వర్యంలో వెంకటేష్ మహా పడిపూజ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అయ్యప్ప భక్తులు ఉన్నారు.

అంధుల పాఠశాలలో సేవా కార్యక్రమాలు



నవతెలంగాణ - మహబూబ్ నగర్

జవహర్ బాల్ మంచ్ జిల్లా కోఆర్డినేటర్ ఎస్. సుదర్శన్ కుమార్ తన జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రం మెట్టుగడ్డలో గల అంధుల పాఠశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు అదేవిధంగా 50 మందికి టూత్ పేస్టులు,సబ్బులు, బిస్కట్ ప్యాకెట్ లు అంద జేశారు. కార్యక్రమంలో సుదర్శన్ కుమార్ ,బలగం నాగరాజు, కావాలి అశోక్ కుమార్,సుభాష్ చంద్రబోస్,మధు ముదిరాజ్,బలగం కిశోర్,శ్రీకాంత్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ అఖిలభారత ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

దేశవ్యాప్తంగా రవాణా రంగ కార్మికుల సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు అఖిలభారత ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య , తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి శ్రీకాంత్ డిమాండ్ చేశారు. సీఐటీయూ చేపట్టిన రవాణ రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర సందర్భంగా శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో సభ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. జనవరి 3న ఖమ్మంలో ప్రారంభమైన బస్సు యాత్ర రాష్ట్రంలో అన్ని జిల్లాలు తిరుగుతూ జిల్లాకు చేరిందన్నారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆర్టీసీని పరిరక్షించాలని, మోటార్ వాహన చట్టం 2019 లో సవరణలు చేయాలని కోరారు.పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు.కార్మికులు కోరిన చోట అడ్డాల, పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలని పెర్కొన్నారు. అదేవిధంగా ప్రమాద బీమా సౌకర్యం రూ. 10 లక్షలు ఇవ్వాలని ,అర్హులైన రవాణా రంగ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని తెలిపారు. సంఘర్ష యాత్రలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కూరపాటిరమేష్,కిల్లే గోపాల్ ,జిల్లా కోశాధికారి బొల్లె చంద్రకాంత్, కార్యదర్శి కురుమూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరద గాలెన్న, డౌన్లోడింగ్ ,అన్లోడింగ్ ,హమాలీ యూనియన్ నాయకులు గోనెల ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

మహబూబ్ నగర్ : వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల పక్షాన సిఐటియు నిరంతరం పోరాటం చేస్తుందని తెలంగాణ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వీరయ్య అన్నారు. శుక్రవారం రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర భూత్పూర్ కు చేరుకున్న సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్,ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలిపారు. పెంచిన ఫైన్స్ తగ్గించాలని, అనువైన స్థలాల్లో అడ్డాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ ప్రైవేటు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వీరయ్య నాయకత్వంలో ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్, రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్,జిల్లా ఉపాధ్యక్షులు వి. కురుమూర్తి,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ భూత్పూరు మండల కార్యదర్శి జి. నారాయణ, మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ మండల నాయకురాలు మాసమ్మ, భారతమ్మ, ఆటో సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు, నరసింహులు పాల్గొన్నారు.



గౌతాపూర్‌లో డబల్ బెడ్ రూములు ప్రారంభమెప్పుడు ?

బాలానగర్ : బాలానగర్ మండల పరిధిలోని గౌతపూర్ గ్రామంలో నిరుపేదల కోసం నిర్మించిన డబల్ బెడ్ రూములు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఇప్పటివరకు నిరుపేదలను గుర్తించలేదు డబల్ బెడ్ రూములు పంపిణీ చేయలేదు. ఎలా నిర్మించారు అలాగనే ఉండిపోయాయి డబల్ బెడ్ రూమ్ లో కోసం ఎంతోమంది నిరుపేదలు ఎదురుచూస్తున్నప్పటికీ ప్రభుత్వానికి ప్రారంభించి పంపిణీ చేయలేక



పోతున్నారు .గతంలో జడ్చర్ల కాంగ్రెస్ నాయకుడు అనిరుద్ రెడ్డి అర్హులకు డబుల్ బెడ్ రూములు ఇస్తానని హామీ ఇచ్చారు. తప్ప పంపిణీ చేయలేకపోయారు. ఇప్పటికైనా అర్హులకు గుర్తించి డబల్ బెడ్ రూమ్లను పంపిణీ చేయాలని స్థానికులు కోరారు. ఎంతోమంది నిరుపేదలు పూరిగుడిసెలో నివసిస్తున్నామని వారన్నారు.

అండర్ డ్రైనేజీ కోసం వేచి చూస్తున్నాం సర్పంచ్ రమేష్ వివరణ.

ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న డబల్ బెడ్ రూములు వాస్తవమేనని కేవలం అండర్ డ్రైనేజీ కోసం వేచి చూస్తున్నామని గ్రామ సర్పంచ్ రమేష్ నవ తెలంగాణతో అన్నారు.

' ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అవినీతిని బయటపెడతా '



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పాలమూరు రంగారెడ్డి తో పాటు అనేక విషయాలలో అవినీతిని ఇప్పటికే బయట పెట్టాను. మరికొద్ది రోజుల్లో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అవినీతిని బట్టబయలు చేస్తానని, సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఆస్తులు పెంచుకోవడం తప్ప ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసారని మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన నాగర్ కర్నూల్ లోని సొంత నివాసంలో విలేకరులతో మాట్లాడారు ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పారదర్శక పాలన అందించాను తప్ప ఏనాడు సొంత ఆస్తులను కూడబెట్టుకోవడానికి ప్రయత్నం చేయలేదని ఆయన అన్నారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న బ్రహ్మారెడ్డి జనార్దన్ రెడ్డి మహేంద్ర నాథ్ బియ్యం గౌడ్ మోహన్ గౌడ్ నాతోపాటు ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి సైతం అనేక పదవులు అనుభవించామని మేము ఏనాడు ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడలేదన్నారు. ప్రజలు నాయకుల మధ్య విభజన రేఖలు గీస్తూ ఆత్మాభిమానం దెబ్బతీసేలా ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నాడని ఆయన మండిపడ్డారు. పార్టీ మారకపోతే కేసులు తప్పవంటూ ఎంపీటీసీలను సర్పంచులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఆయన అన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ కుమారుడిని ఒక ఎస్సై కొడితే ఎమ్మెల్యే ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. 30 రోజుల్లో మార్కండేయ ఎత్తిపోతల పథకాన్ని తీసుకువస్తానన్న మర్రి ఇప్పుడు ఎందుకు మాట్లాడడం లేదన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో విద్యా వైద్యం కోసం ఆయన ఎటువంటి కృషి చేయలేదన్నారు. నేను వైద్య శాఖ మంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన భవనాలలోనే మెడికల్ కళాశాలలో నడుపుతున్నారని ఆయన గుర్తు చేశారు. సమావేశంలో తాడూరు జెడ్పీటీసీ రోహిణి గోవర్ధన్ రెడ్డి , బాల గౌడ్ నారాయణ గౌడ్, రాష్ట్ర నాయకులు అర్థం రవి, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రైవేటీకరణను ఆపాలి

- స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పరాదు
- ఎంపీ ఇంటి ముందు స్కీమ్ వర్కర్ల ధర్నా సీఐటీయూ



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రైవేటీకరణ చేయరాదని, నిర్వాణ కోసం స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పరాదని కోరుతూ శుక్రవారం మహబూ బ్‌నగర్ పార్లమెంట్ సభ్యులు మన్నే శ్రీనివాస్ రెడ్డి ఇంటిముందు స్కీం వర్కర్లు అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనము కార్మికులు, వివోఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి హాజరై ప్రసంగిస్తూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం స్కీము లన్నింటిని ప్రైవేటీకరించాలని ,స్వచ్ఛంద సంస్థలకు అప్పగిం చాలన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భాను ప్రసాద్ అంగన్వాడీ యూనియన్ నాయకులు సత్తెమ్మ ,మంజుల, సుగుణ ,భారతి ,మాధవి చెన్నమ్మ లాలమ్మ, వివో ఏ నాయకులు భీమయ్య మంజుల తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం లను నిర్వర్యం చేసే ప్రయత్నాలను ఆపాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్‌నగర్ అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, 45వ ఐఎల్సి సిఫారసుల ప్రకారం స్కీం వర్కర్ లందరికీ కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో చాలీచాలని వేతనాలతో స్కీం వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. మోయలేని పని భారంతో ఇబ్బందులు పడుతున్నాయన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారు రాజగోపాల్ గారికి వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా కార్యదర్శి సాధన ఉపాధ్యక్షురాలు భాగ్య మహాలక్ష్మి అనిత కుశాల్ దేవి సంధ్య తదితరులు పాల్గొన్నారు

బాలానగర్ : కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు అవుతుంది. ఈ కాలంలో స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. దీనిని నిరసిస్తూ శుక్రవారం బాలనగర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దిప్లా నాయక్ మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, కార్మికులు ఈ రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది 40 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఇప్పటికీ ప్రభుత్వం దిగిరాకపోతే ఏప్రిల్ 5న చలో పార్లమెంట్ కార్యక్రమంలో 25 లక్షల మందితో పార్లమెంటును ముట్టడిస్తామని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం ఐకెపి వివో ఏలు సునీత, బాలమణి, కమల, రాజేశ్వరి, సంగీత, రమా, పారేశా, అలివేలు, శారద పాల్గొన్నారు..

జడ్చర్ల టౌన్: జడ్చర్ల మండలం తహసీల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్కీముల నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ,ప్రభావతి, రాజ్యలక్ష్మి ,మాణిక్యమ్మ, పద్మకోశాధికారి సరోజ,లీలావతి, విలేజ్ బుక్ కీపర్, జిల్లా అధ్యక్షులు, రమేష్ ,వస్యాబేగం, వెంకటయ్య ,శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్ : జిల్లాలో వివిధ రంగాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్ల హక్కుల కోసం సీఐటీయూ నిరంతరం పనిచేస్తుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి అన్నారు. శుక్రవారం భూత్పూర్ మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ , ఆశా వర్కర్ల, ఉపాధి హామీ పథకం ,ఫీల్డ్ అసిస్టెంట్స్, మధ్యాహ్న భోజనం కార్మికుల హక్కులు కోసం పోరాటాలే పరిష్కార మార్గం అన్నారు. అంగన్వాడి, ఆశా, మధ్యాహ్నం భోజనం గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఎన్ హెచ్ ఎం లోని వివిధ స్కీములు, ఐకెపి



వివోఏలు,సర్వ శిక్ష అభియాన్ తదితర 72 స్కీముల్లో దేశవ్యాప్తంగా స్కీం వర్కర్లు పనిచేస్తున్నారని తెలిపారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శి గౌసియా,కవిత అమిస్తాపూర్ సెక్టార్ నాయకురాళ్ళు నాగమణి,సువర్ణ, కొత్త మొలగర సునీత,విజయ లక్ష్మి గ్రామ పంచాయతీ వర్కర్స్ఎంప్లాయ్ యూనియన్ కార్యదర్శి ఎం.వెంకటేష్ గౌడ్, భూతుపూర్ మండల అధ్యక్ష,కార్యదర్శి మైబు, జి.నారాయణ పాల్గొన్నారు.

రాజాపూర్ : కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిదేండ్ల అవుతున్న స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిఐటియు జిల్లా అధ్యక్షుడు దిప్లా నాయక్ అన్నారు. రాజాపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం ఐకెపి వివో ఏలు గౌస్య, రవికుమారి, జ్యోతి, చంద్రకళ, అనిత పాల్గొన్నారు.

హన్వాడ :కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలో పనిచేస్తున్న అంగన్వాడీ ఆశ మధ్యాహ్నం భోజనం గ్రామపంచాయతీ లో పనిచేస్తున్న స్కీం వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు చేపట్టారు ఇందులో భాగంగా శుక్రవారం మండల తహసీల్దార్ బక్క శ్రీనివాస్లకు సేటు నాయకులు లక్ష్మయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మిక చట్టం స్కీన్ వర్కర్ల కోసం చేసిన చట్టం 8000 గడిచిన నేటికీ అమలు కాకపోవడం దురదృష్టకరమని అన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ స్కీం వర్కర్లకు కనీస వేతనం ఇవ్వడం లేదన్నారు.



ఐసీడీఎస్ కార్యాలయ పరిశీలన

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష ,స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ డైరెక్టర్ భారతి కార్యాలయ వివరాలు, వసతుల గురించి తెలియజేశారు. స్టాక్ పెట్టుకోవడానికి కార్యాలయం నిర్వాణకు సదుపాయాలు కల్పనా కల్పించాలని కోరగా అందుకు సంబంధించిన స్థలాన్ని భవనాల నిర్మాణాల గురించి ఏఈ ధర్మారెడ్డితో చర్చించారు. అనంతరం వాటికి సంబంధించిన ప్లాన్లు తయారు చేయాలని కలెక్టర్ ఏఈ గారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారిని భారతి ,సిబ్బంది నాగరాజు, మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



చింతలకుంట చెరువులో మొసలి

అమరచింత : మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ఎదురుగా ఉన్న చింతలకుంట చెరువులో మొసలి సంచరిస్తుందని మత్స్యకారుల ఆరోపణ. శుక్రవారం చింతలకుంట చెరువులో మొసలి ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. మత్స్య కార్మికులు చేపలు పట్టడానికి వెళ్లడంతో అక్కడ ఆ చెరువులో మొసలి కనపడినట్లు చిన్న అనే కార్మికుడు ఫోటోలు తీసుకొని వచ్చి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా కు ఫిర్యాదు చేశారు. తక్షణమే అకట్నుంచి ఆ మొసలిని తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆ అబ్బాయి చిన్న కోరారు. మొసలి బాగా పెద్దగా ఉందని ఆదామనిషి ఎవరైనా మనుషులు మనుషులు కానీ జంతువులు కానీ అటువైపు వెళితే కచ్చితంగా అది తినేస్తుందని చిన్న ఆరోపించారు. అక్కడి నుంచి ఆ మొసలి నిన్ను తొలగించాలని కోరాడు.

మనిషికి కిలో బియ్యం తగ్గింపు సరికాదు: సీపీఐ

పాన్‌గల్ : రేషన్ కార్డు లో ప్రతి సభ్యుడికి ఇచ్చే బియ్యాన్ని ఆరు కిలోల నుంచి 5 కిలోలకు తగ్గించటం సరికాదని, 6 కిలోలు కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. శ్రీరామ్ డిమాండ్ చేశారు. శుక్రవారం కేతేపల్లి ఆయన స్వగృహంలో విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. ప్రతి కార్డులో ఐదుగురు సభ్యులు ఉంటే నెలకు 5 కిలోల ప్రకారం సంవత్సరానికి 60 కిలోలు కోల్పోతారన్నారు. కిలోకి 30 రూపాయల ధర ప్రకారం ఏడాదికి1800 రూపాయలు నష్టపోతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి డంగు కుర్మయ్య, మాజీ వార్డు సభ్యుడు లక్ష్మీనారాయణ, సిపిఐ సీనియర్ నాయకులు కాకం చిన్న నారాయణ, పెద్ద హనుమంతు, చిన్న కుర్మయ్య భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలలో పారదర్శకత లేదు

- నియంతత్వ పోకడలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం
- అధికారులు పోలీసులు సైతం ఇదే తరహాలో ఉన్నారు
- నాగర్ కర్నూల్ ఎమ్మెల్సీ కుచుకుల్ల దామోదర్ రెడ్డి



నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నేను 40 సంవత్సరాలుగా రాజకీయ జీవితం గడుపుతున్నాను. అధికారులు ప్రజాప్రతినిధుల విషయంలో నేను ఏనాడు నియంతత్వ ధోరణి తో చూడలేరు. ఎవరి స్వేచ్ఛను కాదనకుండా గౌరవించాను. ఈనాడు అందుకు భిన్నంగా రాజకీయాలు నడుస్తున్నాయి. అయినా పారదర్శకత కోసమే రాజకీయాలలో కొనసాగుతున్నానని ప్రముఖ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ కుచుకుళ్ళ దామోదర్ రెడ్డి అన్నారు. ఇటీవల నవతెలంగాణ ఆయనతో కలిసినప్పుడు నవ ప్రత్యేకంగా మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే కలిసి పోదాం అన్నా సహకరించడం లేదు. ప్రభుత్వ పరిధిలో జరిగే కార్యక్రమాలలో సైతం ప్రోటోకాల్ పాటించడం లేదు. ఇదేమిటి అని అడిగిన కార్యకర్తలను నాయకులను సైతం బెదిరిస్తున్నారు. కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే నేను 40 సంవత్సరాలుగా అనేక పదవుల్లో కొనసాగాను. ఇప్పుడు నా కుమారుడు రాజేష్ రెడ్డి రాజకీయాల్లోకి రావాలని కోరుకుంటున్నారు. ఇందులో తప్పేముంది . ఎవరు ఎన్ని చెప్పినా ఇప్పటికీ మేము టిఆర్ఎస్ లోనే ఉన్నాం. 2023లో ఎన్నికల్లో తప్పనిసరిగా టిఆర్ఎస్ నుండి బరిలో ఉంటాం. అధిష్టానం మాకు అనుకూలంగానే ఉంది. అన్నిటికి మించి ప్రజాబలం పునాదిగా ఉంది. మా వెనుక ఉన్న ప్రజల కోసమైనా మేము రాజకీయాల్లో నిలబడే పరిస్థితి ఉంది. ఎందుకంటే ఎమ్మెల్యే దగ్గర అవమానాల పాలై చిత్రహింసలకు గురికాబడిన వారిని రక్షించాల్సిన బాధ్యత మాపై ఉంది. అందుకే మా వెనకాల ఉన్న ప్రజల కోసమైనా మేము రాజకీయాల్లో పనిచేయాల్సి వస్తోంది. సుదీర్ఘ రాజకీయ జీవితంలో నేను ఏనాడు కమిషన్ల కోసం కమర్షియల్ రాజకీయాల కోసం పనిచేయలేదు. విలువైన భూములు అనేక భవన నిర్మాణాలను కోల్పోయాం. అయినా ప్రజల కోసమే రాజకీయాల్లోకి మా బాబు వస్తున్నాడు. ఇందులో తప్పేముంది మా బాబు రాజకీయాలకు అర్హుడు కాదా. కొంతమంది నాయకులు అనేక విమర్శలు చేస్తున్నారు. నేను నాగం జనార్దన్ రెడ్డితో ఒప్పందం చేసుకున్నామని ప్రకటిస్తున్నారు. ఇది సరికాదు. ఎవరైనా ఆహ్వానిస్తే ఒకే శుభ కార్యక్రమానికి ఇద్దరు వచ్చి ఉండవచ్చు. అయినంత మాత్రాన మేము ఒకటై పోయినట్లుగా కాంగ్రెస్ పార్టీలోకి వెళుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇది సరైన పద్ధతి కాదు. ఒకటి మాత్రం చెప్పగలను నాగర్కర్నూల్ నియోజకవర్గ ప్రజలు నాకు అండదండగా నిలిచిన వారికి ఎల్లప్పుడూ మా కుటుంబం వారికి భరోసా ఇస్తుంది. వారి కోసమే వచ్చే ఎన్నికల్లో బరిలో ఉండాలన్నదే మా కుమారుని లక్ష్యం. రెండుసార్లు సర్పంచ్ గా రెండుసార్లు ఎంపీటీసీగా ఒకసారి ఎంపీపీగా జడ్పీ చైర్మన్గా రెండుసార్లు ఎమ్మెల్సీగా బాధ్యతలు నిర్వహించారు. అండదండగా ఉన్నంతకాలం వారి కోసం పనిచేస్తాను. టిఆర్ఎస్ నుండి మీకు అవకాశం వస్తుందా అని అడిగిన ప్రశ్నకు జవాబు ఇస్తూ... మర్రి జనార్ధన్ రెడ్డికి ప్రత్యామ్నాయ రాజకీయాలు అవసరమని నేను భావిస్తున్నాను. అరాచక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న దుష్ట పాలన నుండి ప్రజలు బయటపడాలనే విధంగా ఉన్నారు. వారికోసం నేను సాయి శక్తుల కృషి చేస్తాను. నా వర్గానికి చెందిన వారిని పోలీసులు ఇబ్బందుల పాలు చేస్తూ అవమానాలకు గురి చేస్తున్నారు. ఎస్పీ స్థాయి వారిని సైతం ఎమ్మెల్యే ప్రభావితం చేస్తున్నారు. ఈ నియోజకవర్గ ప్రజలు నిరాశతో ఉన్నారు అసహనంతో ఉన్నారు. నా 40 ఏండ్ల రాజకీయ జీవితం పారదర్శకంగా ఉంది. అనేక ఉద్యమాలతో ప్రజలను చైతన్యవంతం చేస్తున్న సిపిఎం సిపిఐ వారు సైతం నన్ను ఒక మాట అనలేదు. వారిని అడగండి నా యొక్క సచ్చీలత. నాకు చెక్కుచెదరని ప్రజా ఓటు బ్యాంకు ఉంది. నా సొంత ఆస్తులు అమ్ముకొని ఖర్చు పెట్టాను తప్ప ప్రజల ఆస్తి నేను ముట్టుకోలేదు. ప్రజల కోసం సేవ చేయడం తప్ప నా కుటుంబానికి ఎటువంటి ఆస్తులు సంపాదించలేదు. ప్రజాబలం ఉన్నంతవరకు ప్రజా నాయకులకు ఎన్నటికీ ఆధరన తగ్గదు. ముఖ్యంగా వచ్చే ఎన్నికలలో మా బాబు రాజేష్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తాడని ఈ నియోజకవర్గ ప్రజలు ఇదివరకు సహకరించిన మాదిరిగానే సహకరించాలని కోరుకుంటున్నాను.

బస్తీ దవఖాన ప్రారంభం



ఆత్మకూర్ : ప్రతి పేదవారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం "బస్తి దవాఖాన" లను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా సూచించారు. శుక్రవారం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో నూతన "బస్తీ దవాఖాన" ను మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య చికిత్సలు అందించే లక్ష్యంతో "బస్తి దవాఖాన" లను ఏర్పాటు చేయటం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వైద్య సేవలు తీసుకురావాలని ఆత్మకూర్ మున్సిపాలిటీ శాఖ అధ్వర్యంలో రూ.13.00 లక్షలతో "బస్తి దవాఖాన" ను ఏర్పాటు చేశారు. అన్ని రకాల వ్యాధులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, చికిత్సలు అందించేందుకు పట్టణ ప్రాంతాలలో "బస్తీ దవాఖాన" లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ షేక్ యాసిన్ భాష ,మున్సిపల్ చైర్ పర్సన్ రవికుమార్ యాదవ్ ,వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ రమేష్ ,జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిశంకర్, శ్రీనివాసులు ,స్థానిక ఎమ్మార్వో సింధుజ, జిల్లా ఆర్డీవో పద్మావతి ,ఏఈ ధర్మరాజు, కౌన్సిలర్లు మహేశ్వరి, యాదమ్మ ,నాగలక్ష్మి, అశ్విని కుమార్, చెన్నయ్య, పోషన్న, తబ్సుమ్ బేగం, వైద్యులు సాయి చైతన్య ,లక్ష్మణ్ పటేల్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మండల వైస్ ఎంపీపీ కోటేశ్వర్, పిఏసిఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి ,లక్ష్మీకాంత్ రెడ్డి,బి ఆర్ ఎస్ నాయకులు జానకి రాములు ,కరేశ్రీను, మాజీ వార్డ్ మెంబర్ గద్దమీద శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

'ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించండి'

నవ తెలంగాణ- అమరచింత



ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించండని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ అజయ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. నారాయణపేట జిల్లాకు చెందిన రెండు ఆర్టీసీ బస్సులు, షాద్‌నగర్ డిపోకు చెందిన ఒక ఎక్స్‌ప్రెస్ బస్సు గత కొన్ని రోజులుగా నడవకపోవడంతో విద్యార్థులు ప్రయాణికులు చాలా ఇబ్బంది లేదు అనుకుంటున్నారన్నారు. ప్రస్తుతం మరికల్ కు గద్వాల డిపోకు చెందిన ఒకే ఒక బస్సు తిరుగుతున్నాడంతో ప్రయాణికులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన వాపోయారు. వెంటనే అధికారులు స్పందించి ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించి ప్రజలకు ప్రయాణికులకు అందుబాటులోకి తేవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా వనపర్తి జిల్లా నుంచి నేరుగా అమరచింత మండలానికి ఆర్టీసీ బస్సులు నడపాలని ఆయన అడ్వాన్స్ చేశారు. ఈ సమస్యలపై మున్సిపల్ చైర్మన్ అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయాలని ఆ సమావేశంలో నారాయణపేట, షాద్‌నగర్, వనపర్తి డిపోల మేనేజర్లతో కలిసి మాట్లాడి సమస్యను పరిష్కరించి బస్సులు నడిపే విధంగా చొరవ చూపాలని ఆయన కోరారు. మున్సిపల్ పట్టణంగా ఏర్పడినప్పటికీ అమరచింతలో బస్సులు నడవకపోవడం లో అధికారులు విఫలమయ్యారని ఆయన అన్నారు. బస్సులను పురాతరించుకుంటే వ్యాపారాలు కార్యాలయాలు దెబ్బతినే అవకాశం ఉందని ప్రజలు వివిధ కారణాల వలన ఆఫీసులకు రాకపోకలకు ఇబ్బందిగా మారుతుందని ఆయన వాపోయారు.

మంత్రికి ఘనసన్మానం

నవతెలంగాణ -వనపర్తి

వనపర్తి జిల్లా మండల పరిధిలోని రాజపేట శివారులో ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి విగ్రహ కాంక్ష విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం నాయకులు శుక్రవారం మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి పరమేశ్వర చారి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ గారి కాశ్య విగ్రహాన్ని రాజపేట శివారులో రాక్ గార్డెన్ లో అతి త్వరలో ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నందున సంఘం తరఫున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా శ్రీకాంతాచారి విగ్రహాని కూడా ఏర్పాటు చేయాలన్నారు. వనపర్తి జిల్లాలో ఉండే నిరుపేదలైన విశ్వబ్రాహ్మణులందరికీ ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రకటించబోయే మూడు లక్షల రూపాయలు, అదేవిధంగా 14 మండలాల్లో కమ్యూనిటీ హాల్ ఇవ్వాలని అడుగగా మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో మనయాచారి, నారాయణదాసు, భాస్కరా చారి, శేఖర్ ఆచారి, వేణు ఆచారి, జగత్ పల్లి సురేష్ ఆచారి, వెంకటయ్య చారి, నాగరాజు ఆచారి, మల్లేష్ ఆచారి, రాము ఆచారి పాల్గొన్నారు.

వీధి దీపాలకు నిధులు మంజూరు చేయాలి : సర్పంచ్

నవతెలంగాణ- పెబ్బేరు



సోలార్ విధి దీపాలకు నిధుల మంజూరు కోసం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు పి రాములును కలిసినట్లు కొత్త సూగూరు గ్రామ సర్పంచ్ జూడం వెంకటేష్ తెలిపారు. శుక్రవారం హైదరా బాద్ లోని ఎంపీ పోతు గంట్ల రాములు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి గ్రామంలో సోలార్ వీధి దీపాలు హైమస్ లైట్స్ తమరి నిధుల ద్వారా మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి సహకారం అందించిగలరాని శాలువాతో సన్మానించి వినతి పత్రం అందించినట్లు తెలిపారు. అనంతరం ఎంపీ రాములు గ్రామ సమస్యలు అడిగి తెలుసుకుని సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో గ్రామ కో ఆప్షన్ మెంబర్ డి.రవి పాల్గొన్నారు.

బూతు స్థాయి సమావేశం

నవతెలంగాణ -అమరచింత

ఆ శక్తి కేంద్ర పరిధి కి సంబంధించిన బూతు స్థాయి సమావేశం మండల అధ్యక్షులు కురువ హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శుక్రవారం అమరచింత మండల పరిధిలోని నందిమల్ల గ్రామంలో ఈ సమావేశం బూత్ స్థాయి అధ్యక్షుడు రాజ వర్ధన్ రెడ్డి స్వగృహంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మక్తల్ ఇంచార్జి మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ జి హాజరై మాట్లాడారు రేపు ఉదయం 11 గంటలకు జేపీ నడ్డా తో 119 నియోజకవర్గాలలో ఒకేసారి వజ్వల్ మీటింగ్ మక్తల్ లో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఉంటుందన్నారు. ఆసక్తి కేంద్ర పరిధికి సంబంధించిన బూత్ స్థాయి 178 కిష్టం పల్లి నందిమల్ల ఎక్స్ రోడ్, నందిమల్ల 179, 180, 236, ఈర్లదిన్నె 237 మిట్ట నందిమల్ల మరియు చింతరెడ్డిపల్లి గ్రామాల బూత్ స్థాయి అధ్యక్షులతో ప్రధాన కార్యదర్శుల తో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెరువ రాజు, వనపర్తి జిల్లా కార్యదర్శి అశోక్, నరాల నారాయణ, నియోజకవర్గ కో కన్వీనర్ రేచింతల శ్రీనివాసులు, మండల జనరల్ సెక్రెటరీ మల్లారెడ్డి, బురుజు భీమ్ రెడ్డి, బూత్ స్థాయి అధ్యక్షులు కుమార్ రెడ్డి, సహదేవుడు, వినోద్ ,రాజ వర్ధన్ రెడ్డి, అంజనేయులు కృష్ణ జానకి రాముడు వీరితో పాటు పలువురు పాల్గొన్నారు.

బాలికలపై పెరుగుతున్న అత్యాచారాలు

నవ తెలంగాణ- పాన్‌గల్

చదువుకునే బాలికలపై అత్యాచారాలు రోజురోజుకు పెరుగుతున్నాయని, అత్యాచార ప్రమాదాలపై అవగాహన పెంచాలని, కాపాడుకునే పద్ధతులు నేర్పాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కళావతమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం కేతేపల్లిలో మహిళా సమాఖ్య సభ్యులతో సమావేశంలో నిర్వహించారు.తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపి పనులకు వెళితే ఇదే అదనుగా చూసుకొని దుర్మార్గులు అత్యాచారాలకు పాల్పడుతున్నారని వాపోయారు. గురువారం వరంగల్లోని ఓ కాలనీలో నివసించే పదవ తరగతి బాలికపై అన్నదమ్ములు ఆరు నెలలుగా అత్యాచారం చేశారన్నారు. హయత్ నగర్ స్టేషన్ పరిధి ఒక గ్రామంలో తల్లిదండ్రులు బాలికను బడికి పంపి పనికి వెళితే తోటి విద్యార్థులు నలుగురు అత్యాచారం చేశారన్నారు. గతంలో పానగల్ మండలం చింతకుంట కు బడికి వెళ్తున్న బాలికపై కేతేపల్లిలో మరో మైనర్ బాలికపై గతంలో అత్యాచారాలు జరిగాయ అన్నారు. పెద్ద పిల్లలను బడికి పంపితే భద్రతపై భయం ఉండేదని ఇప్పుడు పసి పిల్లలను కాపాడుకోవాల్సి వస్తోందన్నారు . సొంత రక్షణ పద్ధతులను జాగ్రత్తలను షి టీముల ద్వార పాఠశాలల్లో నేర్పించాలన్నారు. ఘటనలపై పరువు పోతుందని భయపడకుండా ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు లక్ష్మీ దేవమ్మ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో శౌషాలయం ప్రారంభం



నవతెలంగాణ -మహమ్మదాబాద్

మండల కేంద్రం మహమ్మదాబాద్ లో గల కస్తూర్బ గాంధీ బాలికల విద్యాల యంలో శౌషాలయ నిర్మాణం కొరకు భూమి పూజ నిర్వహి ంచిన ఐసిఐసి ఫౌం డేషన్ డెవలప్మెంట్ ఆఫీసర్ విశాల. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల పరిధిలో రైతుల ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు వివిధ రకాల కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. పాఠశాలలో, హాస్టల్లో వర్షపు నీరు వృధా నివారణ కోసం పలు చర్యలు తీసుకున్నారు. అందులో భాగంగానే నేడు కస్తూర్బా రెసిడెన్షియల్ పాఠశాలలో, విద్యార్థినిల సౌకర్యార్థం శౌషాలయాల నిర్మాణం కోసం భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత సోలార్ ప్రాజెక్టు కూడా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి విద్యార్థినులు చదువులో మంచి ప్రతిభ సాధించాలన్నారు. కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఎస్ఓ లక్ష్మీబాయి, మహమ్మదాబాద్ సర్పంచ్ పార్వతమ్మ రాజేశ్వర్, కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి ,ఐసిఐసిఐ ఫౌండేషన్ కోఆర్డినేటర్ రాములు, వెంకటయ్య, శివ,దీపక్, శ్రీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిలో ఐద్వా జెండా ఆవిష్కరణ

వనపర్తి : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 13వ జాతీయ మహాసభలు 2023 జనవరి ఆరు నుంచి 9 వరకు కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో జరగనున్న మహాసభలు జయప్రదం చేయాలని వనపర్తి జిల్లా కేంద్రంలోని కర్రెమ్మ గుడి దగ్గర ఐద్వా ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం వార్డు మహిళా సీనియర్ నాయకురాలు బుచ్చమ్మ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల మాట్లాడుతూ కేరళ లో జరిగే జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆమె కోరారు. మహిళలపై హత్యలు, అత్యాచారాలు చిన్న పిల్లలపై ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతుందన్నారు. మహిళలకు రక్షణ కరువైపోయిందన్నారు. మహిళలు సమాజంలో సగభాగం అంటున్న మనం 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆల్ ఇండియా మహాసభల్లో చర్చించబోతున్నామన్నారు. ఆల్ ఇండియా మహాసభలకు జిల్లా కార్యదర్శి ఏ లక్ష్మీ ప్రతినిధిగా వెళ్లారన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, పలు కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్వతి, అనిత, సుశీల, పార్వతమ్మ, వెంకటమ్మ, సులోచన, సునీత, చెన్నమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మైనారిటీ ఫైనాన్ కార్పొరేషన్‌లో సబ్సిడీకి గడువు పొడిగింపు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ 2022 23 ఆర్థిక సంవత్సరానికి గాను ఆర్థిక సహాయ పథకం క్రింద మైనారిటీలకు అందించేటటువంటి సబ్సిడీ రుణాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు గడువు తెలిపి పొడిగించినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పి కాళీ కాంతి తెలిపారు. అర్హులైనటువంటి మైనారిటీస్ ముస్లింలు, సిక్కులు,, పార్సీ లు, బౌద్ధులు, జైనులు, అర్హులని ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణకు ఈనెల 9 వరకు పొడిగించడం జరిగిందన్నారు. అర్హులైనటువంటి అందరూ దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకునేవారు ఆధార్ కార్డు రేషన్ కార్డు ఆదాయ ధ్రువపత్రం గ్రామీణ ప్రాంతాల వారు 15లక్షలు పట్టణ ప్రాంతాల్లో నివసించే వారి యొక్క ఆదాయం 2లక్షలు గా ఉండాలని దరఖాస్తుదారు యొక్క వయస్సు 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలని తెల్ల రేషన్ కార్డు పాన్ కార్డు బ్యాంక్ అకౌంట్స్ జత చేసి జనవరి 10లోగా సంబంధిత మునిసిపల్ కార్యాలయం లేదా మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని ఆమె తెలిపారు.

భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ -మహబూబ్ నగర్



కోయిల్ సాగర్ ప్రాజెక్టు కింద చేపట్టిన అన్ని పనులు పూర్తయినప్పటికీ గ్రావిటీ కెనాల్ కు సంబంధించి తక్కువ మొత్తంలో మిగిలిపోయిన భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన అన్నారు. శుక్రవారం అయన జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటరావు తో కలిసి ఇరిగేషన్, రెవెన్యూ , వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కోయిల్ సాగర్ ప్రాజెక్టు భూసేకరణ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన పునరావాస కేంద్రాల పనులు, తదితర పనులపై సమీక్షించారు. కోయిల్ సాగర్ ప్రాజెక్టు గ్రావిటీ కెనాల్ పై జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట రావు ముందుగా ఇరిగేషన్ ,రెవెన్యూ అధికారులతో సమీక్షించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు రోజుల్లో పెండింగ్ భూసేకరణ సమస్యను పరిష్కరించి పనులు మొదలు పెట్టాలని తెలిపారు. అదేవిధంగా కోయిల్ సాగర్ ప్రధాన ఎడమ కాలువ భూసేకరణ పనులు కూడా వేగవంతం చేయాలని అన్నారు.గతంలో ఇచ్చిన అవార్డు వివరాలు, చెల్లింపులు సమగ్రంగా సమీక్షించి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట రావు అధికారులను ఆదేశించారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద పునరావాస కేంద్రాల పనులపై ఎమ్మెల్యే సమీక్షించారు. దేవరకద్ర నియోజకవర్గంలో వివిధ గ్రామాలలో చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులకు సంబంధించి సమీక్షిస్తూ ముఖ్యంగా సిద్దాయపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అలాగే ఇతర హౌసింగ్ కాలనీలలో పెండింగ్ లో ఉన్న మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని కోరారు. నియోజక వర్గంలో చేపట్టిన పిఆర్,ఆర్అండ్ బి పనులపై ఎమ్మెల్యే సమీక్షించారు. పనుల విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు వెళితే పనులు త్వరగా పూర్తయితాయని అన్నారు. భూత్పూర్ మున్సిపాలిటీలో చేపట్టిన సమీకృత మార్కెట్ నిర్మాణం పై సమీక్ష సందర్భంగా 15 రోజుల్లో పనులను ఒక కొలిక్కి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట రావు మున్సిపల్ కమిషనర్ ను, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.సీతారామరావు, జిల్లా ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్ రమణారెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఈ శ్రీనివాసరావు, ట్రాన్స్కో ఎస్ ఈ మూర్తి, మిషన్ భగీరథ ఎస్ ఈ వెంకటరమణ, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, ఆర్డీవో అనిల్ కుమార్, పంచాయతీరాజ్, ఆర్అండ్‌బి, హౌసింగ్, టిఎస్ ఎంఐడిసి ఇంజనీరింగ్ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత మండల తాహసీల్దార్లు తదితరులు హాజరయ్యారు.

గ్రామాల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం

- నాగల్ కడుమూరులో 20 లక్షల నిధులతో భూమి పూజ.
- మిషన్ భగీరథ మినీ వాటర్ ట్యాంక్ ను ప్రారంభం
- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



నవ తెలంగాణ -అమరచింత

గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగుతుందని స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అమరచింత మండలం పరిధిలోని నాగల్ కడుమూర్ గ్రామం లో 20 లక్షల నిధులతో సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. అదేవిధంగా మిషన్ భగీరథ మినీ వాటర్ ట్యాంక్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారత రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామాల అభివృద్ధి కోసం అనేక నిధులను కేటాయించి గ్రామాలు అభివృద్ధి చెందుతూనే గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జీవిస్తారని ఆయన నమ్మకంతో మండలంలోని గ్రామపంచాయతీలకు అధిక నిధులను కేటాయించి అభివృద్ధి దశలో ముందుకు వెళుతున్నారని ఆయన పేర్కొన్నారు. మక్తల్ నియోజకవర్గం లోని ప్రతి గ్రామపంచాయతీ అభివృద్ధి పథంలో ఉండాలనే ఉద్దేశంతోనే ఇంతకుముందు 20 లక్షల నిధులు మంజూరు చేశామన్నారు. అదేవిధంగా మళ్లీ 20 లక్షల నిధులను మంజూరు చేసి గ్రామాలకు తోడ్పాటు అందిస్తున్నారన్నారు. ఇంత పెద్ద ఎత్తు గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కెసిఆర్ చూసి కొంతమంది ఓర్వలేక అనేక రకాలుగా తప్పుడు మాటలతో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వారు తప్పుడు మాటలను ప్రచారాలను మానుకోవాలని లేదంటే ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేశ్వరమ్మ శ్రీనివాస్ గౌడ్ ,ఎంపీపీ చుక్క మాలతి, జడ్పిటిసి మార్క్ సరోజ వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, మార్కెట్ చైర్మన్ ఎస్ ఏ రాజు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు చుక్క ఆసి రెడ్డి, మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, నాయకులు నాగభూషణం గౌడ్, కృష్ణారెడ్డి, తాటికొండ రమేష్, మహిపాల్, ఎండి రఫీ, వీరితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే తన సొంత నిధులతో బస్ స్టాప్ ను నిర్మించారు.

అమరచింత : మినీ బస్టాండ్ ను ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి. శుక్రవారం అమరచింత మండల పరిధిలోని నాకల్ కడుమూర్ గ్రామంలో తన సొంత నిధులతో మినీ బస్టాండ్ ను నిర్మించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈ గ్రామానికి బస్సులు ఆగడానికి బస్టాప్ లేకపోవడంతో గ్రామ ప్రజలు బస్ స్టాప్ నిర్మించాలని కోరగా వెంటనే నా సొంత నిధులతో ఒక బస్టాప్ ను నూతనంగా నిర్మించి ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు మాకు బస్సులు నిలవడానికి ఒక బస్టాప్ కావాలని కోరడంతో అందులో నిజం ఉందని నేను వాళ్ల మాటలు అంగీకరించి తక్షణమే నా సొంత నిధులతో నిర్మించి నాగల్ కడుమూర్ లో ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామంలో ఇలాంటి సమస్యలు తలెత్తిన నా దృష్టికి తీసుకురావాలని నేను సాధ్యమైనంతవరకు వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గతంలో ఏలేనా ప్రభుత్వాలు ఎన్నడూ కూడా గ్రామాల అభివృద్ధికి నోచుకోలేదని గ్రామాల అభివృద్ధి కి అన్ని విధాలుగా మా ప్రభుత్వమే ముందుండి గ్రామాల అభివృద్ధి కోసం అనేక నిధులను కేటాయించి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ రాజేశ్వరమ్మ శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ చుక్క మాలతి, జెడ్పిటిసి మార్క్ సరోజ వెంకటయ్య మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, రైతు సమన్వయ కమిటీ సభ్యులు చుక్క ఆసి రెడ్డి, మార్కెట్ చైర్మన్ ఎస్ ఏ రాజు, మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ నాగభూషణం గౌడ్, కృష్ణారెడ్డి, తాటికొండ రమేష్, ఎండి రఫీ వీరి తో పాటు పలువురు పాల్గొన్నారు.

పోడు భూముల రైతులకు హక్కు పత్రమివ్వాలి: సీపీఐ(ఎం)

నవ తెలంగాణ - పానగల్



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఏం బాలి నాయక్ ప్రభుత్వం డిమాండ్ చేశారు శుక్రవారం తెల్ల రాళ్లపల్లి తండాలో సీపీఐ(ఎం) కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ప్రభుత్వం సాగు చేస్తున్న పోడు భూముల రైతులకు హక్కు పత్రం ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీని చేయాలని గ్రామ పంచాయతీలను రెవెన్యూ గ్రామపంచాయతీలో గుర్తించాలని గిరిజన రైతు బంధు ప్రభుత్వం వర్తింపుచేయాలని డబల్ బెడ్ రూములు పింఛన్ 10శాతం రిజర్వేషన్ సమస్యలు పరిష్కరించాలని ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై దశల వారి పోరాటాన్ని నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. తెల్ల రాళ్లపల్లి శివారులో సాగు చేస్తున్న భూములు కరుణమోల్లు గిరిజల్ల భూములు లాగడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు సాగు చేస్తున్న భూములు ప్రభుత్వం వెంటనే పట్టా ఇవ్వాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధనకై తెల్ల రాళ్లపల్లి తండాలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా మహాసభలు జనవరి 26 27 తేదీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి బాబు నాయక్ సొంలా నాయక్ ,మహిళా సంఘం తులసి రాం పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ -పాన్‌గల్

బిపాన్ గల్ మండలం చిక్కేపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. చిక్కేపల్లి గ్రామ ప్రజలు..90 లక్షల రూపాయలతో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణా లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. తదన ంతరం 16 లక్షల రూపాయల నిధులతో ఏర్పాటు చేసిన పాఠశాల ఆదనపు గదిని, తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణంను ఎమ్మెల్యే ప్రారంభి ంచారు.

.కేతేపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పర్యటి ంచారు. మొదటగా బీసీలకు సంబంధించిన 13 ఎకరాలలో ఉన్న ప్లాట్లను పరిశీలించారు..త్వరలో రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి లబ్దిదారులకు పట్టా పత్రాలను పంపిణీ చేసి పొజిషన్ ఈ నెల చివరి నాటికి అప్పగిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.., త్వరగా సర్వే చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.తదనంతరం ఎమ్మెల్యే గ్రామంలో 20 లక్షల నిధుల వ్యయంతో సీసీ రోడ్లు,అండర్ డ్రైనేజీ నిర్మాణాలకు భూమి పూజ చేశారు.వెంట మండల ,గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

8న మాస్టర్ అథ్లెటిక్స్ జిల్లా జట్టుకు ఎంపికలు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ఈ నెల 21, 22వ తేదీలలో మెదక్ జిల్లాలో నిర్వహించబోయే తెలంగాణ రాష్ట్ర మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొనే నాగర్‌కర్నూల్ జిల్లా జట్టుకోసం ఈ నెల 8న అచ్చంపేట పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ మినీస్టేడియంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో 35 సంవత్సరాలపై బడిన క్రీడాకారుల నుండి 90 సంవత్సరాల వయస్సు కలిగిన వెటరన్ క్రీడాకారులు పాల్గొనుటకు అర్హులని ఆయన తెలిపారు. వివరాలకు 6281468004, 9182476069 ను సంప్రదించాలని కోరారు.

నూతన క్యాలెండ్ ఆవిష్కరణ

నవతెలంగాణ- కందనూలు



తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, జిల్లా శాఖ టేబుల్ క్యాలెండర్‌ను గౌరవ జిల్లా కలెక్టర్ శ్రీ ఉదయ్ కుమార్ చేతులమీదుగా శుక్రవా రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులంతా సమిష్టిగా పనిచేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. టీఎన్జీవో యూని యన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బావండ్ల వెంకటేష్, కో-శాధికారి ఎండీ షర్ఫుద్దీన్, ఉపాధ్యక్షుడు ఎండీ నజీర్, జాయింట్ సెక్రెటరీ వేణుగోపాల్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ వై బాలరాజు, సురేష్‌కుమార్, సుభాష్, ,కరిముల్లా, యూనిట్ కార్యదర్శి ఎం అశోక్, ఎస్ రవి, అసోసియేట్ ప్రెసిడెంట్ బలరాం తదితరులు పాల్గొన్నారు.

సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయాన్ని త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ పి. ఉదయ్ కుమార్



నవ తెలంగాణ -కందనూలు

సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయాన్ని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ కాంట్రాక్టర్లను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కొల్లాపూర్ చౌరస్తాలో నూతనంగా నిర్మితమవుతున్న సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయాన్ని పరిశీలించారు. జనవరి 15లోపు పూర్తిచేసి ఇస్తామని మాట ఇచ్చారని, గడువులోగా పూర్తి చేసి ఇవ్వాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. కార్యాలయ ఆవరణలో నాటుతున్న మొక్కల పనులను పరిశీలించారు. పొడవైన మొక్కలు నాటి ప్రాంగణం అత్యంత సుందరంగా కనిపించే విధంగా చూడాలని ఉదాసీనతకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భవనంలోపల ఇంకా ఏమైనా మిగిలిపోయిన సివిల్ వర్క్‌తో పాటు బయట సుందరికరణ పనులు సమాంతరంగా జరగాలని అవసరమైతే లేబర్ సంఖ్యను రెట్టింపు చేయాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడొద్దని ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. కలెక్టర్‌తోపాటు ఆర్అండ్‌బీ ఈఈ భాస్కర్, డీఈ రమాదేవి, కాంట్రాక్టర్లు తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు మెడికల్ కిట్లు పంపిణీ

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మెడిసిన్ విద్యార్థి కామేశ్వర సాయిప్రసాద్ వర్ధంతి సందర్భంగా మెడికల్ కిట్లు పంపిణీ చేశారు. ప్రముఖ న్యాయవాది లక్ష్మణ శర్మ చేతులమీదుగా ఈ పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామేశ్వర సాయి ప్రసాద్ జ్ఞాపకార్థం ప్రతి ఏటా సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వేణు న్యాయవాది జ్యోతి, అధ్యాపకులు సదానందంగౌడ్, మహిళా సంఘం నాయకురాలు రాజేశ్వరి, రేష్మ తదితరులు పాల్గొన్నారు

సీఎం సహాయనితో పేదల ఆరోగ్య భద్రత

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి



నవ తెలంగాణ- వెల్దండ

తెలంగాణ ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ఎల్లవేళలా కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దాపూర్‌కి చెందిన గంగాపురం శేఖర్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆస్పత్రి బిల్లులతో పెద్దాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కేశమల్ల కృష్ణ, ఎమ్మెల్సీ నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రూ.60 వేలు సీఎం సహాయనిధి చెక్కును మంజూరైంది. ఎమ్మెల్సీ నారాయణరెడ్డితో కలిసి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ శేఖర్, కసిరెడ్డి యువసేన నాయకులు కేశమల్లకృష్ణ, నాయకులు భూక్యా నాయక్, దేవయ్య, భీస్మా చారీ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వారికి మాజీ ఎంపీపి పరామర్శ..

నవతెలంగాణ- వెల్దండ

వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన జాతీయ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్యంపురి చెన్నయ్య , శస్త్ర చికిత్స చేసుకున్న జర్నలిస్టు మల్లేష్ లను వెల్దండ మాజీ ఎంపీపీ పకాడి జయప్రకాష్ శుక్రవారం పరామర్శించి ఓదార్చారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నయ్య . అలాగే శస్త్ర చికిత్స చేయించుకున్న జర్నలిస్టు మల్లేష్ లకు మాజీ ఎంపీపీ జయప్రకాష్ ఒక్కొక్కరికి రూ. 5000 చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

పత్తికి కనీస మద్దతు ధర ఇవ్వాలి

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ఎన్నో వ్యయ ప్రయాసాలకోర్చి ఇబ్బందులు పడి పండించిన పత్తికి మద్దతుధర ఇవ్వాలని, ఎకరానికి రూ. 25 వేలు తగ్గకుండా పంట నష్టం ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. వంశీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో పత్తి రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, పండిరచిన ప్రత్తిని సీసీఐ వారి ద్వారా కొనుగోలు చేయాలని రైతులతో చేపట్టిన ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. నాడు సీసీఐ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ఇండియా వారు ఆనాటి ధరలకు అనుగుణంగా పత్తిని రైతుల ద్వారా కొన్నారని, కానీ ప్రస్తుతం 2021, 2022 ఖరీఫ్ సీజన్‌లో కొనలేదని తెలిపారు. ప్రభుత్వమే సీసీఐ ద్వారా పత్తిని కొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు, బ్లాంక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, నాయకులు నర్సయ్యయాదవ్ పాల్గొన్నారు.

బాధితులకు బీమా చెక్కుల పంపిణీ

నవతెలంగాణ -కందనూలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనరల్ ఇన్సూరెన్స్ చెక్కులను బాధితులకు ఎపీజీవీబీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ పంపిణీ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రివిజినల్ ఆఫీసులో ఎస్బీవీ జనరల్ ఇన్సూరెన్స్ చేయించుకున్న ఏడుమంది బాధితులకు ఒక కోటి రూ. 15 లక్షల ప్రమాద బీమా చెక్కులను ఎపీజీవీబీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద బ్యాంక్ అయిన ఎస్బీఐ ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన ప్రమాద బీమా సౌకర్యాన్ని ప్రతి ఒక్కరికీ చేయించాలని బ్యాంక్ సిబ్బందిని కోరారు. అంతేకాకుండా బీమా సామాన్య ప్రజలలో ఎంతో ఆత్మధైర్యాన్ని పెంచుతుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా జనరల్ ఇన్సూరెన్సు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ బీమ్సేన్ రావు, జనరల్ సేల్స్ మేనేజర్ వేముల, సుధీర్, క్లస్టర్ సేల్స్ మేనేజర్ జిలానిభాష, నోడల్ ఆఫీసర్ సివి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు
- స్కీంల ప్రైవేటీకరణను ఆపాలి
- స్కీం వర్కర్లకు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలి



నవ తెలంగాణ -కందనూలు

స్కీం వర్కర్లకు కనీస వేతనాలు రూ. 26 వేలు అమలు చేయాలని పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని ఉద్యోగభద్రత కల్పించాలని తదితర సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా చేపడుతున్న స్కీంవర్కర్ల సమ్మెలో భాగంగా జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో ధర్నా చేసి అనంతరం కలెక్టర్ కార్యాలయం చేరుకుని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలవుతున్న ఇప్పటివరకు స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. స్కీం లను ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పరాదని స్కీం లలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశ, ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు మధ్యాహ్నభోజన ఐకేపీ వీవోఏ తదితర ఉద్యోగ కార్మికులందరిని కార్మికులుగా గుర్తించాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించా లన్నారు. స్కీం వర్కర్లు దేశవ్యాప్తంగా సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ పోరాటాలు నిర్వహించిన ఫలితంగా 2013 మే నెలలో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ప్రకారం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు రూ. 26 వేలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏప్రిల్ 5న లక్షలాది మందితో చలో ఢిల్లీని ముట్టడిస్తామని ఆయన హెచ్చరిం చారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వర్ధం పర్వతాలు, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, గుంపల్లి అశోక్, రాజ్ కుమార్, జిల్లా అధ్యక్షురాలు సుమలత, సుమతి, రజియా, సుచిత్ర, యాదమ్మ, జయమ్మ, అంజనమ్మ, వెంకటమ్మ, సుభద్ర, అలివేల, చంద్రకళ, అక్బర్, రామస్వామి, బాబు పాల్గొన్నారు.

కల్వకుర్తి: స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సమస్యలు పరిష్కరించాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఆంజనేయులు మాట్లాడుతూ స్కీం వర్కర్ ఏళ్ల తరబడిగా చాలీచాలని వేతనాలతో వెట్టి చాకిరీ చేస్తున్నారని వారిని వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవో కార్యాలయం అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఏపీమల్లయ్య, యూటీఎఫ్ నాయకులు బాలరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్ రెడ్డి, మాసమ్మ, జయమ్మ, శోభ పాల్గొన్నారు.

నవతెలంగాణ- మిడ్జిల్

దేశవ్యాప్త నిరసనలో భాగంగా స్కీం వర్కర్ల వృత్తిని ప్రైవేటీకరణ చేయొద్దని శుక్రవారం మండలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికాంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా స్కీంవర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, చాలీచాలని వేతనాలతో స్కీం వర్కర్లు ఇబ్బందులకు పడుతున్నారన్నారు. 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ప్రకారం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు రూ. 26 వేలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మైమొద, నీలావతి, వెంకటమ్మ నర్మద, నీలావతి, జే.పద్మ, జే. రంగమ్మ, మంజుల, చంద్రకళ, దేవి, ఎమ్మల్య స్వరూప, బాలీశ్వరీ, దుర్గాన తదిరులు పాల్గొన్నారు.



మిడ్జిల్‌లో..



కల్వకుర్తిలో..

అపరిచితులపట్ల అప్రమత్తంగా ఉండాలి



- అడిషనల్ ఎస్పీ సీహెచ్ రామేశ్వర్

నవతెలంగాణ - తెలకపల్లి

అపరిచితులపై విద్యార్థులు బాలికలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అడిషనల్ ఎస్పీ సీహెచ్ రామేశ్వర్ అన్నారు. శుక్రవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికా సాధికారత క్లబ్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ సిటీ బృందం ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేటిసమాజంలో బాలికలపై పరిచిత అపరిచిత వ్యక్తులు నానారకాలుగా లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్న సందర్భంగా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి ఆపద ఏదైనా వచ్చిన 1098కు, 100 నంబర్లకు ఫోన్‌చేయాలని దీంతో పోలీసులు తక్షణమే స్పందించి మీకు న్యాయం చేస్తారని అన్నారు. మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ముఖ్యంగా సెల్‌ఫోన్‌పై జాగ్రత్తగా ఉంటూ మోసపోకుండా కేవలం చదువుకోసం ఉపయోగించాలని కోరారు. ఎలాంటి సమస్య ఎదురైనా పాఠశాలలో ఫ్రెండ్లీ టీచర్‌కు ఈ సమస్యను తెలియజేయాలని దాని ద్వారా మీకు రక్షణ కల్పించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలస్వామి, సర్పంచ్ సురేఖబాలగౌడ్, సిటీ ఇన్చార్జిలు విజయలక్ష్మి, సునీత, హెడ్‌కానిస్టేబుల్ వెంకటయ్య ఫ్రెండ్లీ టీచర్ సుజాత, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్

నవతెలంగాణ -కందనూలు

తెలంగాణలో జర్నలిస్టులకు అండగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నిలిచిందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్ అన్నారు. ఈ నెల 8న హైదరాబాద్‌లోని పటాన్ చెరువు జీవీఆర్ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్న టీయూడబ్ల్యూజే రాష్ట్ర ద్వితీయ మహాసభల గోడపత్రికలను ఆవిష్కరించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా అబ్దుల్లా ఖాన్ మాట్లాడుతూ.. టీయూడబ్ల్యూజే ప్రస్థానం మొదలైననాటి నుంచి జర్నలిస్టులకు అండగా నిలుస్తూ వచ్చిందన్నారు మీడియా అకాడమీ చైర్మన్, టీయూడబ్ల్యూజే వ్యవస్థాపకులు అల్లంనారాయణ సారథ్యంలో యూనియన్ అంచలంచలుగా ఎదుగుతూ జర్నలిస్టులకు అండగా నిలుస్తుందన్నారు. మీడియా అకాడమీ ద్వారా మృతి చెందిన ప్రతి జర్నలిస్టుకు రూ. లక్ష రూపాయల ఆర్థికసహాయంతోపాటు ప్రతినెల రూ. 3 వేలు పింఛన్ విధానాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. దీంతోపాటు జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం పాటు పడుతుందన్నారు. ఈ నెల 8న పటాన్ చెరువులో జరిగే టీయూడబ్ల్యూజే ద్వితీయ మహాసభలకు జర్నలిస్టులు కదం తొక్కాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు దినకర్‌రావు, జిల్లా నాయకులు చంద్రశేఖంరావు, తిప్పర్తి విజయ్, అహ్మదుల్లాఖాన్, రాజేష్‌గౌడ్, ఖానాపురం ప్రదీప్, శ్రీనివాస్ గౌడ్, ఏటీగడ్డ వెంకటేష్, రమేష్, పాలాది యాదయ్య కపిలవాయి రాజు తదితరులు పాల్గొన్నారు.



పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఒక వరం

బిజినేపల్లి-నవతెలంగాణ

నిరుపేదలకు మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఒకవరం లాంటిదని మండల రైతు సమితి అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలుగొండలో బేతేలు ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొని మాట్లాడారు.. గ్రామంలో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన వారందరూ ఈ శిబిరంలో ఉచిత పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ రోగాలతో బాధపడుతున్న పేద ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి ఆసుపత్రులలో చూయించుకునే స్థోమత లేని వారికి ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడుతుందన్నారు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రతి గ్రామంలో నిర్వహించే విధంగా పాస్టర్స్ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురువమ్మ, ఉపసర్పంచ్ నాగేష్, గ్రామ వార్డ్ మెంబర్ భూపేష్, పరశురాములు, కార్యదర్శి నాగిరెడ్డి, పాస్టర్స్ జైపాల్, ఎస్‌వీఎస్ మహబూబ్నగర్ ఆసుపత్రి వైద్యులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

కీడా ప్రాంగణం ప్రారంభం

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం చిన్నపిల్లల కొరకు ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని పాలమూరు విభాగ కార్యదర్శి ఎల్లప్ప జిల్లా గౌరవ అధ్యక్షులు రతంగ్ పాండు రెడ్డి ప్రారంభించారు. పిల్లలు ఆడుకోవడానికి కావలసిన ఆటల సమగ్రిని పాలమూరు విభాగ ఉపాధ్యక్షుడు అనంతరెడ్డి విరాళంగా అందించారని తెలిపారు. ఆటల సామాగ్రిని అందించిన పాలమూరు విభాగం ఉపాధ్యక్షులు అనంత రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన ఆచార్యులు దత్తు చౌదరి సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదిరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత: ఎంపీడీవో

నవతెలంగాణ -వెల్దండ

తెలంగాణ హరితహారంలో భాగంగా నాటిన ప్రతిమొక్కను రక్షించడం మనందరి బాధ్యతఅని ఎంపీడీవో మోహన్‌లాల్ అన్నారు. శుక్రవారం ఔటర్ రింగ్‌డేలో భాగంగా వెల్దడం మండల పరిధిలోని కొట్రలో రహదారికి ఇరువైపులా ఉన్న మొక్కలకు గ్రామపంచాయతీ సిబ్బందితోకలిసి ఎంపీడీవో మొక్కలకు నీరుపోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2023 హరితహారానికి సంబంధించిన మొక్కల పెంపకంకోసం మండలంతోపాటు మండలంలోని ఆయా పంచాయతీలలోనీ వననర్సరీలలో 11వేల మొక్కలు నాటేందుకు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. నాటిన ప్రతి మొక్కను సద్విని యోగపరచి వృక్షాలుగా మార్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కొట్ర పంచాయతీ కార్యదర్శి బాలస్వామి గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.



క్రిమి సంహారక మందుల వాడకంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

- కెవికె పాలెం శాస్త్రవేత్త డాక్టర్ అఫిఫ జహాన్



నవతెలంగాణ - తిమ్మాజీపేట

క్రిమి సంహారక మందుల వాడకంలో రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కెవికె పాలెం శాస్త్రవేత్త డాక్టర్ అఫిఫ జహాన్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని ఆవంచలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాంతో కలిసి మొక్కజొన్న వేసిన రైతులు బాలరాజు, బిందులకు పురు గుమందుల సంరక్షణ దుస్తులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పురుగు మందులు పిచికారి చేసేటప్పుడు తమ మీద పడకుండా ఎలా జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు. క్రిమి సంహారక మందుల వాడకంలో రైతులు సరై న జాగ్రత్తలు తీసుకోకపోతే అనారోగ్య సమస్యల బారిన పడాల్సి ఉంటుందని రైతులకు హెచ్చరించారు. ఇలాంటి తరుణంలో పంటల్లో ఎరువులుపురుగుల మందులు పిచికారీ చేసేటప్పుడు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ముజాహిద్, కేశవులు, పరశురాములు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ- కందనూలు

బీఎస్ఎఫ్ బహుజన విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక నోడల్ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎంతోమంది నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్నారు. గతంలో ప్రభుత్వమే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని ఇచ్చిన హామీని మాటలకే పరిమితం కావడం చాలా దౌర్భాగ్యమన్నారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్‌షిప్‌ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులు సర్టిఫికెట్లు ఇచ్చే ముందు వివిధ ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అనంతరం స్థానిక నోడల్ అధికారి మాట్లాడుతూ.. తక్షణమే ఈ విషయాన్ని ప్రభుత్వానికి అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ నాయకులు స్టీఫెన్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయులు గౌడును సన్మానించిన జెడ్పీ వైస్ చైర్మన్

నవతెలంగాణ- కల్వకుర్తి

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఈడిగ ఆంజనేయులుగౌడ్‌ను శుక్రవారం హైదరాబాదులో ఆయన చాంబర్లో నాగర్కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్నలో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

పీఆర్‌టీయూ అభ్యర్థి గుర్రం చెన్నకేశవ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటువేయాలి



నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండలంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, బాలురలో పాఠశాలలో శుక్రవారం అధికారిక అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాన్‌రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు బాధ్యత పీఆర్టీయూ సంఘానిది సీపీఎస్ రద్దు అంశం త్వరలో జరగబోయే జనరల్ ఎలక్షన్‌లో మేనిఫెస్టోలో పెట్టేవిధంగా ఒత్తిడి తెస్తామన్నారు. 13జిల్లాల్లో బదిలీలు త్వరలో జరిగేవిధంగా కృషి చేస్తామని, పీఆర్టీయూ బలపరిచిన గుర్రం చెన్నకేశవరెడ్డిని అభ్యర్థిని గెలిపించాలనికోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచందర్ రావ్, జగన్మోహన్ రెడ్డి, రామచంద్రయ్య, అర్జున్‌గౌడ్, సంఘం బాధ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వీరమనేని చెరువుకి సాగు నీరు ఇవ్వాలి

నవ తెలంగాణ- కొల్లాపూర్

ఎన్మన్‌బెట్లా వీరమనేని చెరువుకి సాగునీరునందించాలని ఎన్మన్‌బెట్లా గ్రామ సీపీఎం శాఖ కార్యదర్శి జల్లాపురం సురేందర్ రైతుల పక్షాన శుక్రవారం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి రైతులతోకలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యేతో మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా వీరమనేని చెరువు వర్షపు నీటితో తప్ప కెనాల్ నీళ్ల రావడం లేదన్నారు పక్కనే కే ఎల్ ఐ కాలువలు వెళ్తున్న చెరువుకు మాత్రం మీరందడం లేదన్నారు గత పాలకవర్గంలో గ్రామస్తులు ఎన్నో ధర్నాలు పాదయాత్రలు చేపట్టినప్పటికీ నేటి వరకు ఆ చెరువుకు నీరు రావడంలేదని రాజకీయ గ్రహణం తమ్మి ఉందని ఆ గ్రహణాన్ని వీరన్న తొలగించి ఆ చెరువుకు నీరు వచ్చే విధంగా చూడాలని వారిని కోరారు.

హాస్టల్లో నాణ్యమైన భోజనం అందించాలి

- సీనియర్ సివిల్ జడ్జి

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మౌళిక సదుపాయాలు కల్పించాలని పేట సీనియర్ సివిల్‌జడ్జి, సెక్రటరీ జి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు హాస్టల్లో నాణ్యమైన భోజనం కల్పించాలని మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. వంటగది ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువులో పోటీపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



గట్టు : మండలంలోని రైతువేదిక భవనంలో శుక్రవారం వివిధ గ్రామాలలు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. వీరేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌కు చికిత్సనిమిత్తం రూ. 60వేలు, తిరుమలేష్, నాగరాజుకు చికిత్సనిమిత్తం రూ. 48 వేల చెక్కును, వీరేశ్వరి తిమ్మప్పకు చికిత్స నిమిత్తం రూ. 34800 వేల చెక్కును, జయమ్మలింగన్నకు చికిత్సనిమిత్తం రూ. 30500, జాఫర్‌కు నిమిత్తం రూ. 28వవేలచెక్కును, సంయుక్త నర్సింహులుకు చికిత్సనిమిత్తం రూ. 24వేల చెక్కును, రవినాగన్నకు నిమిత్తం రూ. 23వేల చెక్కును, తిమ్మప్ప బాజరికు చికిత్స నిమిత్తం రూ.18వేల చెక్కును, పద్మఎర్రన్నకు చికిత్సనిమిత్తం రూ. 13500 వేల చెక్కును. మున్నీర్ మహబూబ్‌కు చికిత్సనిమిత్తం రూ. 9,500 వేలు, గోవిందమ్మపెద్దరామయ్యకు చికిత్సనిమిత్తం రూ. 8వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్, జెడ్పీటీసీ బాసుశ్యామల, సింగల్‌చైర్మన్ వెంకటేష్, వైస్‌ఎంపీపీసుమతి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు హన్మంతునాయుడు, బీఆర్ఎస్ మండల నాయకులు రామాంజనే యులు, గద్వాల తిమ్మప్ప, హన్మంతురెడ్డి, బజారిరాము, పాల్గొన్నారు.

భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలి : కలెక్టర్



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశంలో తాసిల్దారులు, డీటీలు, ఆర్ఐలతో శుక్రవారం కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని13 మండలాలలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి ధరణిలో పోర్టల్‌లో పెట్టుకున్న సక్సేషన్ విరాసత్లకు పెట్టుకున్న వాటిని వెంటనే క్లియర్ చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న వాటిని తమ మండలాలలో తాసిల్దార్లు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని తెలిపారు. పీఎస్సీఎస్ గోదాంలకై స్థలాన్ని పరిశీలించి వారికి అందజేయాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం తాసిల్దారులతో కలిసినూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పద్మజారాణి, ఆర్డీవో రామచంద్రనాయక్, పీఎస్ నాగేందర్ ప్రసాద్, ఏవో నర్సింగ్ రావు, బాలచందర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల తనిఖీ



నవ తెలంగాణ- ఊట్కూర్

మండల పరిధిలోని పగిడిమారిలోని యూపీఎస్ తెలుగు, ఉర్దూ మీడియం పాఠశాలలను శుక్రవారం ఎంఈవో వెంకటయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. మెనూ ప్రకారం మధ్యాహ్నభోజనాన్ని వడ్డించాలని సూచించారు. అలాగే అమీన్‌పూర్‌లోని ఎంపీయూపీఎస్ పాఠశాలను ఆయన తనిఖీచేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్‌ని పరిశీలించారు. తరగతిగదిలో వెళ్లి ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాబోధనలు చేసే తీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ- గట్టు

మండలం పరిధిలోని ఆలూరులో ఆంజనేయస్వామి జాతర మరియు గొకరమయ్య ఉరుసు సంధర్భంగా పాల్గొన్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఆంజనేయస్వామి ఆలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్‌ను గ్రామస్తులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆలూరువెంకట రాములు, జమ్మన్న, రఘుపతి, గోవిందు తిమ్మప్ప, గుడిసె వీరన్న, బుడ్డన్న, మునెప్పలతో పాటు కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న, అవని మండల ఉపాధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి నరేష్ మల్దకల్ అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్‌రాజ్, కార్యదర్శి తిమ్మప్ప, లక్ష్మన్న, గోపాల్, రంగస్వామి, అశన్న బూపతి నాయుడు, అమరేష్, మీసాల కృష్ణ, నాయకులు అంజి, రాము, ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు పాల్గొన్నారు.

ధరూర్: కేటీదొడ్డి మండలం నందిన్నేలో ఉర్సు సందర్భంగా గొకరమయ్య తాతను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తిమ్మప్ప, ప్రకాష్, మల్లేశ్, మన్నప్ప, ఈరప్ప, బొడ్రాయి వెంకన్న సురేశ్, వల్లప్పలతో పాటు కన్వీనర్ బుచ్చిబాబు, కార్యదర్శి లవన్న,మల్దకల్ అధ్యక్షుడు విష్ణు, ఉపాధ్యక్షుడు ప్రేమ్ రాజ్, రంగ స్వామి,అశన్న బూపతి నాయుడు, అమరేష్, మీసాల కృష్ణ, కేటీదొడ్డి మండల నాయకులు అంజి తదిరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడపొద్దు

ధరూర్: మద్యంతాగి వాహనాలు నడిపితే కఠినచర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సబ్‌ఇన్స్పెక్టర్ విజయ్‌భాస్కర్ అన్నారు. పట్టణంలోని శుక్రవారం ట్రాఫిక్ ఇన్ని ట్యూట్ కార్యాలయంలో వివిధ మండలాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 14మందికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి అవగాహనకల్పించారు. వాహనదారులు విధిగా హెల్మెట్ పెట్టుకొని వాహనాలను నడిపించాలని సూ చించారు. ప్రయాణం సమయంలో డ్రైవర్ సెల్‌ఫోన్ మాట్లాడరాదని పేర్కొ న్నారు. ట్రాఫిక్ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ 2వ ఎస్ఐ చైతన్యరె డ్డి, ట్రాఫిక్ సిబ్బంది రమేష్, శివకుమార్, కృష్ణనాయుడు, రామకృష్ణ, బలరాం, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మీ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ- మక్తల్

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం 70 కల్యాణ లక్ష్మీ చెక్కులను ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను తీసుకొచ్చి పెళ్లయిన ఆడపిల్ల తల్లిదండ్రులకు రూ. లక్షా 116ను అందించి వారి కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పావనిమల్లికార్జున్, ఎమ్మార్వో సిబ్బంది, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును విజయవంతం చేద్దాం

ధరూర్: పట్టణంలోని మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన కంటివెలుగు పథకం అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, వైస్‌చైర్మన్ బాబర్, మున్సిపల్ కౌన్సిలర్స్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా చైర్మన్ కేశవ్ మాట్లాడుతూ.. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయంతం చేయాలన్నారు. జనవరి 18 నుంచి కంటి వెలుగు ప్రారంభమై వందరోజుల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఆయా వార్డులలో కంటి సమస్యలతో బా ధపడుతున్న వారిని పకడ్బందీగా సర్వేచేసి గుర్తించాలన్నారు. కమిషనర్ వెంకటరెడ్డి, మెడికల్ ఆఫీసర్‌డాక్టర్ మేఘన, మున్సిపల్ కౌన్సిలర్లు కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మెప్మా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



ధరూర్: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మం డలం నెట్టెంపాడు ఉప్పేర్ గ్రామానికి సంబంధించిన సీఎం సహాయం నిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులు గోవిందు రూ. 26వేల చెక్కు లను, చికిత్సనిమిత్తం సంతోష్ రూ. 23వేలు చెక్కును ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహ న్‌రెడ్డి చేతులమీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్ర మంలో కేటీదొడ్డి మండల సర్పంచుల సం ఘం అధ్యక్షుడు ఆంజనేయులు, బషీర్, భాస్కర్, మునిప్ప, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

స్కీం వర్కర్ల బడ్జెట్ పెంచాలి : సీఐటీయూ



నారాయణపేట టౌన్‌లో..

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

బడుగు బలహీన వర్గాలకు మేలు కలిగిస్తున్న స్కీంలకు బడ్జెట్ పెంచాలని స్కీంలలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేల అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కన్వీనర్ బలరాం అన్నారు. జిల్లా కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం శుక్రవారం స్కీం వర్కర్లు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు పేదలకు విద్యా వైద్యం ఉపాధి ఆహారంతో పాటు అనేక ఇతర సేవలను అందిస్తున్న ఐసిడిఎస్, ఎన్ఆర్హెచ్ఎం, ఎండిఎం ఈజీఎస్ సెర్ప్ తదితర స్కీంలకు బడ్జెట్ను పెంచాలని అన్నారు. స్కీంలను ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పరాదని స్కీం లలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశ, ఉపాధిహామీ క్షేత సహాయకులు మధ్యాహ్నభోజన ఐకేపీ వీవోఏ తదితర ఉద్యోగ కార్మికులందరిని కార్మికులుగా గుర్తించాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో తాసిల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్‌అసిస్టెంట్ యూనియన్ మండల అధ్యక్షుడు సత్యనారాయణ, ప్రసాద్, జిల్లా నాయకులు రవి, యూనియన్ జిల్లా నాయకులు లక్ష్మి వీవోఏ జిల్లా అధ్యక్షుడు భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్: దేశవ్యాప్త నిరసనలో భాగంగా స్కీం వర్కర్ల వృత్తిని ప్రైవేటీకరణ చేయొద్దని శుక్రవారం మండలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీ, ఆశావర్కర్లు, మధ్యాహ్నభోజన కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి.నరసింహ, అంగన్వాడీ జిల్లా కార్యదర్శి ఏమెలమ్మ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికాంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్న స్కీంవర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, చాలీచాలని వేతనాలతో స్కీంవర్కర్లు ఇబ్బందులకు పడుతున్నారన్నారు. 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ప్రకారం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు రూ. 26 వేలు అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ సుభాష్‌నాయుడుకు వినతి పత్రం అంద జేశారు. ఈ కార్యక్రమంలో టి లక్ష్మి, కాంతమ్మ, రూప, సావిత్రి, శాంతమ్మ, ఆశావ ర్కర్లు పద్మావతి, ప్రమీల, శివలింగమ్మ నాగేశ్వరమ్మ, ఇమాంబి, కార్మికులు లక్ష్మీదేవి, మాసూంబి, శివారెడ్డి, పార్వతమ్మ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

ఊట్కూర్: స్కీంవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు జి వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో స్కీం వర్కర్లు నిరసన వ్యక్తంచేశారు. అనంతరం తాసిల్దార్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ నారాయణ, స్కీం వర్కర్లు నర్సమ్మ బాలమణి పుష్ప శివమ్మ పద్మ రేణుక లక్ష్మి పాల్గొన్నారు.

గట్టు : మండలంలోని మహిళా సమైక్య కార్యాలయం ఎదుట స్కీం వర్కర్ల వారి సమస్యలపై ధర్నాచేసి అనంతరం మహిళసంక్షేమ కార్యాలయంలో పనిచేస్తున్న ఏపీఎంలకు, ఎంపీడీవో కార్యాలయం తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలోని వీవోఏ మండల యూనియన్ అధ్యక్షుడు బండారి ప్రకాష్, కార్యకర్తలు వీరేష్, వీరన్న, సురేష్, రవిచంద్ర వెంకటేష్ పాల్గొన్నారు.

కృష్ణ: స్కీంవర్కర్ల హక్కుల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలో స్కీం వర్కర్ల హక్కుల సాధనకోసం తాసిల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ నాయకులు స్కీంవర్కర్లు నిరసన చేపట్టారు. తదనంతరం తాసిల్దార్ సురేష్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కల్పించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని తాసిల్దార్ వీరభద్రకు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చి ఎనిమిది సంవత్సరాలు గడిచిన వర్కర్ల సమ స్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఓ వైపు నిత్యావసర వస్తువు లు ధరలు పెరుగుతూ సామాన్య కుటుంబాలు గడపడం కష్టంగా మారిందని వా రు ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్కీం వర్కర్లకు ప్రభుత్వం న్యాయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని వారు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ యూనియన్ నాయకురాలు అనసూయమ్మ, నాగేశ్వరమ్మ రాజేశ్వరి, కృష్ణా, మదిలేటి మధు తదితరులు పాల్గొన్నారు.

ధరూర్: దేశవ్యాప్తంగా స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని చేపట్టిన సమ్మెలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట స్కీంవర్కర్ల సమన్వయ కమిటీ సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేసి జేసీకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ, అంగన్వాడీ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు మోహనమ్మ, నరసమ్మ కవిత, విజయ, ఆశావర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సునీత, పద్మ, నాగప్రమీల, కాంతమ్మ, ఐకేపీ వీవోఏల ఉద్యోగుల సంఘం తిమ్మప్ప, తులసి, రేణుక, బిసమ్మ, వెంకటేశ్, ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

మరికల్ : స్కీంవర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ సమ్మెలో భాగంగా మండలంలో ఇందిరాగాంధీ చౌరస్తా నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం ఉపతాసిల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజే శారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లానాయకులు కాశప్ప మాట్లాడు తూ.. స్కీం వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఏ చంద్రకళ, భారతమ్మ, లక్ష్మీ పుష్పలత, సుమి త్ర, బాలమ్మ, శైలజ, బాలమణి, ఆశావర్కర్లు శశికళ, పార్వతమ్మ భాగ్యలక్ష్మి, సుజాత, నీలమ్మ భారతి, సుమిత్ర, కల్పలత, మహేశ్వరి, మునెమ్మ, నర్మద, వెంకటేశ్వరమ్మ, జయమ్మ లక్ష్మి, మాణిక్యమ్మ, అరుణ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ- మక్తల్

స్కీంవర్లకు కనీస వేతనం రూ. 26 అమలుచేయాలని ప్రభుత్వాన్ని సీఐటీయూ మండల కన్వీనర్‌గోవింద్ రాజ్ అన్నారు. శుక్రవారం సీఐటీయూ దేశవ్యాప్త పిలుపులో భాగంగా మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాచేసి తాసిల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు మంజుల, విజయలక్ష్మి, బసిలింగమ్మ, నాయకులు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో..



గట్టులో..



అలంపూర్‌లో..



ఉండవెల్లిలో..



ధరూర్‌లో..



కృష్ణలో..



మరికల్‌లో..



ఊట్కూర్‌లో..

దేశానికే ఆదర్శం కంటి వెలుగు సంక్షేమ పథకం : ఎమ్మెల్యే

నవతెలంగాణ- గట్టు

ఈ నెల 18నుంచి తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు ప్రారంభోత్సవంలో భాగంగా మండల కేంద్రంలో రైతువేదిక భవనం ఏర్పాటుచేసి కంటి వెలుగుపై సన్నాహక సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని విధంగా నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎంకేసీఆర్ దురదృష్టతో ఆలోచించి గ్రామీణ ప్రాం తాల్లోని ప్రజలు ఎంతో మంది రేచీకటి సమస్యలతో కంటి సమస్యలతో బాధపడుతున్నారనే విషయాన్ని గ్రహించి సరైన చూపులేక ఎంతోమంది ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ విషయాన్ని గ్రహించి సీఎం కేసీఆర్ వీరికి మంచి ఉచిత వైద్యం అందించాలని 2018 ఆగస్టు 15 నాడు కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా ప్రజలకు నేరుగా అందజేస్తున్న నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లాగ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్‌కుమార్, జెడ్పీటీసీ బాసుశ్యామల, సింగిల్ విండో చైర్మన్ వెంకటేష్, వైస్‌ఎంపీపీ సుమతి, స్థానిక సర్పంచ్‌ధనలక్ష్మి ఎంపీడీవో చెన్నయ్య పాల్గొన్నారు.

ధరూర్: ఈ నెల 18నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు ప్రారంభోత్సవంలో భాగంగా శుక్రవారం పట్టణంలో మండలం సంబంధించిన కంటి వెలుగు కార్యక్రమం మండల మహిళా సమాఖ్యభవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం గద్వాల ఎంపీపీ ఎమ్మెల్యేకి నోటుపుస్తకాలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు నేరుగా లబ్ధి పొందే విధంగా కృషిచేస్తున్నారన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో రైతు వేదిక భవనం నందు నిర్వహించిన కంటి వెలుగు అవగాహన సదస్సు సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి హాజరయ్యారు. ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ టీచర్లు ఎమ్మెల్యే శాల్వా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ సరోజమ్మ, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, స్పెషల్ అధికారి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పద్మమ్మ ఎంపీటీసీ శివలీల, దౌలున్న, కో- ఆప్షన్ నెంబర్, స్పెషల్ అధికారి, వైద్యాధికారులు, అంగన్వాడి టీచర్స్ ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



గట్టు : మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

నేడు జన జాగృతి ధర్మ సమ్మేళనం

కృష్ణ: మండలంలోని చేగుంటలో ఉన్న పార్వతీ పరమేశ్వర ఆలయంలో శనివారం నిర్వహించే జనజాగృతి ధర్మ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని చేగుంట ఆలయ పీఠాధిపతి డాక్టర్ క్షీరాలిం గేశ్వర స్వాములు కోరారు.

దోపిడీ చేస్తున్న మధ్యవర్తులపై చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ- గట్టు

కంపెనీలు నేరుగా రైతులకు ఫౌండేషన్ విత్తనాలు ఇవ్వకుండా మధ్యవర్తుల ఆర్గనైజర్లు రైతులతో విత్తనపత్తిని సాగు చేయిస్తూ, తిరిగి పంటను మధ్యవర్తుల ద్వారానే తీసుకునే క్రమంలో కంపెనీలు ఇచ్చే వాస్తవ ప్రయోజనాలను రైతులకు ఇవ్వకుండా మధ్యవర్తులు పలు రకాలుగా దోపిడి చేస్తూ, మోసం చేస్తున్నావారిని, అలాంటి మధ్యవర్తులపై చర్యలు తీసుకొని ఈ దోపిడికి అడ్డుకట్ట వేయాలని మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆ శాఖ అధికారికి మండల నాయకులు వినతిపత్రం అందజేశారు. 2021-22 సంవత్సరానికి సంబంధించి సాగుచేసిన విత్తనాలకు రీ శాంపుల్ నిర్వహించి, ఈ రకంగా రైతులపై దోపిడీ చేస్తున్న మధ్యవర్తులపై చర్యలు తీసుకొని ఈ దోపిడికి అడ్డుకట్ట వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండల ఉపాధ్యక్షులు దయాకర్, ప్రధాన కార్యదర్శి నరేష్, కొండన్న, పులిగెప్ప, వెంకటేష్, నరసన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న జోన్ డీఐజీ

నవ తెలంగాణ- అలంపూర్



ఐదవ శక్తిపీఠం జోగులాంబ, బాలబ్రహ్మేశ్వర ఆలయాలను శుక్రవారం జిల్లా జోన్ డీఐజీ లాల్ శంకర్‌చౌహాన్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ చైర్మన్ బి. శ్రీనివాస రెడ్డి, ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతంపలికి జోగులాంబ బాలబ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. డీఎస్పీ రంగస్వామి, సీఐ సూర్యనాయక్, ఎస్ఐ శ్రీహరి తదిరులు ఉన్నారు.

ఇథనైల్ ఫ్యాక్టరీ కంపెనీ ఎత్తివేయాలి

నవతెలంగాణ -మరికల్

మండల పరిధిలోని ఎక్లాస్పూర్ రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని జిల్లా సీపీఐ కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు. జనవరి 6న మండల పరిధిలోని చిత్తనూరు గ్రామంవద్ద నూతనంగా ఏర్పాటుచేసిన ఇథనైల్ ఫ్యాక్టరీని వెంటనే ఎత్తివేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని ఎక్లాస్పూర్‌లో రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఫ్యాక్టరీతో ప్రజలకు సాగు చేసే పంటలకు కాలుష్యం ఏర్పడుతుందని ఆయన ఆరోపించారు. చిత్తలూరు పరిసర గ్రామాల రైతులు చేస్తున్న వివిధ పోరాటాలను ప్రభుత్వం స్పందించాలన్నారు. పరిశ్రమతో రాబోయే తరాలకు నష్టం వాటిల్లుందని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ 1975 ప్రకారం ప్రజలపై అణిచివేత చట్ట విరుద్ధమన్నారు. కంపెనీ చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో ప్రజల అభిప్రాయ సేకరణ చేయకుండా గ్రామపంచాయతీ అనుమతి తీసుకోకుండా ఒకేసారి జూరాల ప్రాజెక్టు నుండి సాగునీటిని వన్ టీఎంసీని తీసుకోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రైతులు సాగు చేసుకునేందుకు వచ్చే సాగునీరు ఇచ్చిన తర్వాతనే కంపెనీకి సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాంపురం గ్రామ ఉపసర్పంచ్ నాగరాజు, సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు పి వెంకటేష్, ఎక్లాస్పూర్ సర్పంచ్ చింతలయ్య, ఉపసర్పంచ్ మహమ్మద్ హుస్సేన్, చిత్తనూరు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

